GHMC hmda Growing Global TS-bPASS

MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com

వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.

SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments

GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions

H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శనివారం 24-10-2026 | పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్

# రావిర్యాలలో పంజా విసిరిన ఫారెస్ట్ అధికారులు..!

## రెండు జెసిబిలు, ఒక డోజర్ ట్రాక్టర్ ని సీజ్ చేసిన అధికారులు...



రావిర్యాల పరిసర ప్రాంతంలో సీజ్ చేసిన వాహనాల స్థలాన్ని, పరిశీలిస్తున్న ఫారెస్ట్ అధికారులు



సీజ్ చేసిన రెండు జెసిబిలు, ఒక డోజర్ ట్రాక్టర్

### హై కోర్టు ఆదేశాలు...



- సీజ్ చేసిన వాహనాలను విడుదల చేయమని హై కోర్టు ఆదేశాలు...!
- కోర్టు ఆదేశాలున్న విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్న డీ ఎఫ్ ఓ..!
- ఫారెస్ట్ అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్న యజమానులు..

### ఉపాధి కోల్పోయి ఇబ్బందులు పడుతున్న

జె సి బి, ట్రాక్టర్ యజమానులు...

### అటవి ప్రాలితాల్లో అనుమతి లేకుండా

- జెసిబిలతో మట్టి తవ్వకాలు
- డోజర్ ట్రాక్టర్ తో అక్రమ పనులు
- అటవీ సంపదకు ముప్పు

### ఇప్పటికే ఉన్న అనుమానాలు...

- ఎవరికి కోసం ఈ చర్యల?
- వెనుక ఉన్న పెద్దల హస్తం ఉందా ?
- వాహనాలను విడుదల చేయడంలో ఎందుకు జాప్యం?

2లో

“ అటవీ ప్రాంతాలను రక్షించడంలో అధికారులు చూపుతున్న చురుకుదనం అభినందనీయం... కానీ నిరాపరాధులపై కఠిన చర్యలు తీసుకోవడం సరికాదంటున్నారు ప్రజలు... ”

# ఆటోనగర్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించకపోతే తీవ్ర పరిణామాలు

- రాంకీ సంస్థ ప్రతినిధులను హెచ్చరించిన మధుయాష్కి గౌడ్
- ఆటోనగర్లో డంపింగ్ యార్డ్ ప్రాంతం పరిశీలన
- నెలరోజుల్లో ఎస్టీపీని అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచన
- అక్రమంగా వ్యర్థాలు పారబోసే వాహనాలను సీజ్ చేసి, కేసులు పెట్టాలని పోలీస్ అధికారులకు సూచించిన మధుయాష్కి గౌడ్



2లో

# సూరారం పీఎస్ పరిధిలో..

# నీళ్ల బకెట్‌లో పడి చిన్నారి మృతి

నీళ్ల బకెట్‌లో పడి ఏడాదిన్నర వయస్సు గల చిన్నారి మృతి చెందింది. ఈ విషాదకర సంఘటన సురారం పోలీస్ స్టేషన్ పరిధిలోని పాండు బస్తీలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. బీహార్ రాష్ట్రానికి చెందిన పప్పూ రవిదాస్(45) కూలీ పనులు చేసుకుంటూ ప్రస్తుతం పాండు బస్తీలో నివాసం ఉంటున్నాడు. ఇతనితో పాటు ఇతని కుమార్తె రాణీ దేవి కుమార్తె ఏడాదిన్నర వయసున్న దివాంశి కుమారి కూడా ఇక్కడే నివసిస్తోంది. చిన్నారి తల్లి బీహార్‌లో ఉంటుండగా పప్పూ రవిదాస్ కుమార్తె చాందిని కుమారి చిన్నారిని ఇంటి వద్ద చూసుకుంటోంది. ఈ క్రమంలో ప్రమాదవశాత్తు చిన్నారి నీళ్ల బకెట్‌లో పడి చనిపోయింది. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

# రావిర్యాలలో పంజా విసిరిన ఫారెస్ట్ అధికారులు...!

**మహేశ్వరం ప్రతినిధి (క్రైమ్ మిర్రర్):** రావిర్యాల పరిధిలో ఫారెస్ట్ అధికారులు పంజా విసిరారు. ఎలాంటి ముందస్తు నోటీసులు లేకుండా రెండు జె సి బి లు, ఒక డోజర్ ట్రాక్టర్ ను సీజ్ చేసి తమ ఆధీనంలోకి తీసుకున్నారని యజమానులు ఆరోపిస్తున్నారు సీజ్ చేసిన వాహనాలను విడుదల చేయమని హైకోర్టు ఆదేశం తమ వాహనాలను విడుదల చేయాలని యజమానులు హైకోర్టును ఆశ్రయించగా, న్యాయస్థానం సానుకూలంగా స్పందిస్తూ వాహనాలను విడుదల చేయాలని ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. కోర్టు ఆర్డర్ కాపీని డి ఎఫ్ ఓ కార్యాలయంలో సమర్పించినా ఇప్పటి వరకు వాహనాలను విడుదల చేయకుండా కాలయాపన చేస్తున్నారని యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఉపాధి కోల్పోయి రోడ్డున పడ్డ యజమానులు:**

రోజు వారీ కూలీ పనులతో జె సి బి, ట్రాక్టర్ల అద్దెలతో కుటుంబాన్ని పోషించుకుంటున్న తమకు, వాహనాలు సీజ్ చేయడంతో ఉపాధి పోయిందని, బ్యాంకు లోన్లు కట్టలేక, డ్రైవర్లకు జీతాలు ఇవ్వలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని యజమానులు కన్నీటి పర్యంతమవుతున్నారు. కోర్టు ఆదేశాలు వచ్చిన తర్వాత కూడా వాహనాలు విడుదల చేయకపోవడం వెనుక ఆంతర్యమేంటని, ఫారెస్ట్ అధికారుల తీరుపై పలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది ముమ్మాటికీ కోర్టు ధిక్కరణ (కాంటెంప్ ఆఫ్ కోర్టు) కిందకు వస్తుందని న్యాయ నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని, హైకోర్టు ఆదేశాలను అమలు చేసి తమ వాహనాలను విడుదల చేయించి, తమకు న్యాయం చేయాలని బాధిత జె సి బి, ట్రాక్టర్ యజమానులు కోరుతున్నారు.మహేశ్వరం మండలం కొంగర ఖుర్ద్ శివారులో రైతు పొలం చదును చేయడానికి వెళ్లిన జేసీబీ యజమానుల జీవనోపాధి మూడు నెలలుగా ఆగిపోయింది. ఫారెస్ట్ అధికారుల తీరుతో తమ వాహనాలను విడిపించుకోలేక యజమానులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. మహేశ్వరం మండలం కొంగర ఖుర్ద్ సర్వే నంబర్ 291, 292 లోని 21 ఎకరాల 17 గుంటల పట్టా భూమిలో రైతులు తన పొలాన్ని చదును చేసుకుంటున్నాడు. దీనికోసం రెండు జేసీబీలు, ఒక డోజర్ ను అద్దెకు తెచ్చుకున్నారు. మూడు నెలల క్రితం పొలం చదును చేస్తుండగా ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు ఎలాంటి ముందస్తు నోటీసు, హెచ్చరిక లేకుండా వచ్చి అన్యాయంగా తమ వాహనాలను సీజ్ చేసి తీసుకెళ్లి కేసు నమోదు చేశారని వాహన యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఈఎంఐలు కట్టలేక అవస్థలు**

మూడు నెలలుగా వాహనాలు ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ ఆధీనంలో ఉండటంతో తమ జీవనోపాధి పూర్తిగా ఆగిపోయిందని వాహనదారులు వాపోతున్నారు. లక్షల రూపాయలు అప్పు చేసి కొన్న వాహనాలకు నెలనెలా ఈఎంఐలు కట్టలేక, వడ్డీలు పెరిగిపోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కన్నీరు పెడుతున్నారు.

**కోర్టు ఆర్డర్ తెచ్చినా స్పందించని అధికారులు**

తమ వాహనాల విడుదల కోసం యజమానులు కోర్టును ఆశ్రయించారు. కోర్టు నుండి వాహనాలు విడుదల చేయాలని ఆర్డర్ కూడా తెచ్చుకున్నారు. అయినప్పటికీ ఫారెస్ట్ డిపార్ట్ మెంట్ అధికారులు స్పందించడం లేదని, వాహనాలను విడుదల చేయడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో చేసేదేమీ లేక బాధితులు సంబంధిత మంఖాల్ ఫారెస్ట్ ఆఫీస్ చుట్టూ తిరుగుతూ తమ గోడు వినిపించుకుంటున్నారు. కోర్టు ఆర్డర్ ను గౌరవించి తమ వాహనాలను వెంటనే విడుదల చేసి తమకు న్యాయం చేయాలని, తమ జీవనోపాధిని కాపాడాలని వేడుకుంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు జోక్యం చేసుకుని కోర్టు ఆర్డర్ అమలు అయ్యేలా చూడాలని బాధితులు కోరుతున్నారు.

## ఆటోనగర్లో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించకపోతే తీవ్ర పరిణామాలు

**ఎల్బీనగర్ అక్టోబర్ 23 (క్రైమ్ మిర్రర్):** ఆటోనగర్ డంపింగ్ యార్డ్ వద్ద అక్రమంగా డంప్ చేసిన చెత్తను రాంకీ సంస్థ వెంటనే తొలగించకపోతే తీవ్ర పరిణామాలు ఉంటాయని ఆల్ ఇండియా ప్రొఫెషనల్స్ కాంగ్రెస్ చైర్ పర్సన్ మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ హెచ్చరించారు మన్సూరాబాద్ డివిజన్ లోని ఆటోనగర్ లో రాంకీ డంపింగ్ యార్డ్ ప్రాంతం వల్ల ఎదుర్కొంటున్న ఇబ్బందులు తొలగించాలని పరిసర 18 కాలనీల సంక్షేమ సంఘాల ప్రతినిధుల విజ్ఞప్తి మేరకు మధుయాష్కి గౌడ్ శుక్రవారం డంపింగ్ యార్డ్ ప్రాంతాన్ని సందర్శించారు. పేరుకుపోయిన చెత్త గుట్టలను పరిశీలించారు. పలు విభాగాల అధికారులతో కలిసి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు.ఐరోజూ వందల సంఖ్యలో టిప్పర్లు, ట్రాక్టర్లలో నిర్మాణ వ్యర్థాలు, చెత్త ను అక్రమంగా ఆటోనగర్కు తరలిస్తున్నారని పలు కాలనీల వాసులు పేర్కొన్నారు. రోడ్ల వెంట నిర్మాణ, మెడికల్ వ్యర్థాలు పారబోస్తుండడంతో పాటు పరిమితికి మించి చెత్తను ఆటోనగర్ తీసుకు వస్తున్నారని .. దుర్వాసనతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామన్నారు. ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే వ్యర్థాలు సమీపంలోని అటవీ ప్రాంతంలో నిల్వ ఉండడంతో దుర్వాసన తో రోగాల బారిన పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా వరద నీటి కాలువలో ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా నుంచి వచ్చే వ్యర్థాలను అక్రమంగా కలిపారని వివరించారు.ఈ సందర్భంగా స్పందించిన మధుయాష్కి అక్కడే ఉన్న మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, ఆటోనగర్ ఇండస్ట్రియల్ ఏరియా మున్సిపల్ కమిషనర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్, రాంకీ, అటవీ శాఖ, పోలీస్ అధికారులతో మాట్లాడారు. ఏళ్ల తరబడి ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఏం చేస్తున్నారని ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోనగర్ లో పేరుకుపోయిన చెత్త వ్యర్థాలను రాంకీ సంస్థ వెంటనే తొలగించాలని, లేదంటే తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. బహిరంగంగా చెత్త నిల్వ ఉంచడానికి వీలు లేదని ఇక్కడికి తీసుకువచ్చే చెత్తను క్లోజ్డ్ షెడ్డు లో నిలువ చేసి వెంటనే తరలించాలన్నారు. ముందస్తుగా నిర్ణయించిన మేరకు హయత్ నగర్, నాగోల్ సర్కిల్స్ నుంచి మాత్రమే చెత్తను తీసుకువచ్చి ఏ రోజుకు ఆ రోజు తరలించాలన్నారు. జంతు కళేబరాలను ఆటోనగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతంలో పడేసి ప్రజలు ఆరోగ్యానికి గురి చేసే చర్యలను సహించమని హెచ్చరించారు. ఫతుల్లాగూడలో మాదిరిగా క్రిమిటోరియాన్ని ఏర్పాటు చేసేలా ప్రతిపాదనలు పంపాలని.. నిధుల మంజూరుకు ఉన్నతాధికారులతో మాట్లాడుతానన్నారు. జంతు కళేబరాలను భూమిలో పాతిపెట్టాలని సూచించారు.కాగా ఆటోనగర్ డంపింగ్ యార్డ్ ప్రాంతంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడంతో పాటు బారికేడ్ ఏర్పాటు తో సెక్యూరిటీని ఏర్పాటు చేసేలా చూడాలని అధికారులకు సూచించారు. వ్యర్థాలతో అటవీ ప్రాంతం కూడా పాడవుతున్నందున చర్యలు చేపట్టాలని అన్ని విభాగాల అధికారులు అందరూ సమన్వయంతో పనిచేసి కాలనీవాసుల సమస్యలను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మల్కాజ్గిరి కార్పొరేషన్ జంతు సంరక్షణ అధికారి డాక్టర్ రంజిత్, ఐలా కమిషనర్ నాగరాజు, ఎఫ్ ఆర్ వో సాయి ప్రకాష్, పీసీబీ రీజనల్ ఆఫీసర్ వెంకట నర్సు, డీఈ సందీప్, రాంకీ సంస్థ ప్రతినిధి యాదగిరిగుట్ట ట్రస్ట్ బోర్డ్ సభ్యురాలు పోచబోయిన ఈశ్వరమ్మ యాదవ్, హైదరాబాద్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ బుద్దా సత్యనారాయణ, టీపీసీసీ జనరల్ సెక్రెటరీ పృథ్వి చౌదరి , కాంగ్రెస్ పార్టీ మన్సూరాబాద్ డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కదారి బాలకృష్ణ యాదవ్, డీసీసీ కార్యదర్శి కొప్పుల వెంకట రెడ్డి, భీమిడి రామకృష్ణ రెడ్డి, వేములయ్య గౌడ్, కన్నా మహేష్, పోచబోయిన సురేష్ యాదవ్, ప్రమీల,మమత,కత్తుల రాంబాబు, కిషోర్ బాబు, పాల్గొన్నారు.



## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిలిపివేయాలి



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీపుల్స్ ఎగైనెస్ట్ ఎస్ఐఆర్ ఆధ్వర్యంలో సీఐటీయూ, కేవీపీఎస్, రైతు సంఘం, రజక వృత్తిదారుల సంఘం తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఓటర్ల జాబితాల నుంచి తొలగించిన పేర్లను తిరిగి చేర్చాలని, చీఫ్ ఎలక్షన్ కమిషనర్ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని, ఓటు హక్కును కాపాడేందుకు రైతులు, వ్యవసాయ కూలీలు, యువజనులు, విద్యార్థులు, కార్మికులు ఐక్యంగా ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చే వరకు, తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశు రాములు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, చిలక బాలు రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భోజరాజు, శ్రీనివాసులు, కేవీపీఎస్ నాయకులు నారిమల కురుమయ్య, అర్జున్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బొల్లె జగన్, జగన్ వెంకటయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య, బీఎస్పీ నాయకులు జంగయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మాసమ్మ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను నిలిపివేయాలి

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (ఎస్ఐఆర్) ప్రక్రియను వెంటనే నిలిపివేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బి. ఆంజనేయులు డిమాండ్ చేశారు. శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో పీపుల్స్ ఎగైనెస్ట్ ఎస్ఐఆర్ ఆధ్వర్యంలో సీఐటీయూ, కేవీపీఎస్, రైతు సంఘం, రజక వృత్తిదారుల సంఘం తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ పేరుతో కోట్లాది మంది ఓటర్ల పేర్లను తొలగించే ప్రక్రియను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. ఓటు హక్కు రాజ్యాంగబద్ధమైన హక్కు అని, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఆ హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చే వరకు, తమ డిమాండ్లు నెరవేరే వరకు పోరాటాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశురాములు, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, రైతు సంఘం జిల్లా నాయకులు చింత ఆంజనేయులు, చిలక బాలు రెడ్డి, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు భోజరాజు, శ్రీనివాసులు, కేవీపీఎస్ నాయకులు నారిమల కురుమయ్య, అర్జున్, ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు బొల్లె జగన్, జగన్ వెంకటయ్య, రజక వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు మేకల కృష్ణయ్య, బీఎస్పీ నాయకులు జంగయ్య, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు మాసమ్మ, సత్యనారాయణ పాల్గొన్నారు.



## శంకర్ పల్లి పి ఏ సి ఎస్ పాలక వర్గసమావేశం

రైతులకు పంట రుణాలు, గోల్డ్ లోన్లు అందించేందుకు తీర్మానం

పీఏసీఎస్ అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి అధ్యక్షతన సమావేశం

**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి:** శంకర్‌పల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) అధ్యక్షులు బొల్లారం వెంకటరెడ్డి అధ్యక్షతన శుక్రవారం పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రైతులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు, గోల్డ్ లోన్లు అందించే అంశాలపై చర్చించారు. రైతులకు అవసరమైన రుణాలు అందించడంతో పాటు, పంట రుణాలను సకాలంలో రెన్యువల్ చేయాలని పాలకవర్గం తీర్మానించింది. ఈ సమావేశంలో పాలకవర్గ సభ్యులు పార్శి బాలకృష్ణ, మాణిక్యరెడ్డి, జనార్ధన్‌రెడ్డి, ఇందిరమ్మ, శ్రీనివాస్‌రెడ్డి, లచ్చిరెడ్డి, మల్లికార్జున్, ప్రశాంత్‌రెడ్డి, సామయ్య, శంకర్, చంద్రకళ, శ్రీధర్‌తో పాటు పీఏసీఎస్ కార్యదర్శి రాంరెడ్డి పాల్గొన్నారు.

## విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ దసరా పురస్కారాల మహోత్సవంలో పాల్గొన్న కంజర్ల కృష్ణమూర్తి చారి.

**క్రైమ్ మిర్రర్ శేరిలింగంపల్లి :** విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో దసరా పురస్కారాల మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏపీపీ కె.ఎం. కిరణ్ కుమార్, గౌరవాధ్యక్షులు ఇడికోజు వెంకటాచారి, ప్రెసిడెంట్ డాక్టర్ తుంపాల వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్ బంగారు తాతారావు ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్‌లోని తెలుగు విశ్వవిద్యాలయం ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ తొలి స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, సభాధ్యక్షులుగా బ్రహ్మశ్రీ ఎడుకోజు వెంకటాచారి హాజరయ్యారు. గౌరవ అతిథులుగా బ్రహ్మశ్రీ విశ్వనాథచారి, బ్రహ్మశ్రీ మురుగన్ సెల్వం, ఆధ్యాత్మిక గురువులు బ్రహ్మశ్రీ వీర ధర్మచ వెంకటాద్రి స్వామి, బ్రహ్మశ్రీ పరమ పూజ్య డాక్టర్ కృష్ణ చాముండేశ్వరి తదితరులు పాల్గొన్నారు. దసరా పురస్కారాల్లో భాగంగా వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన విశ్వబ్రాహ్మణులకు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం పటాన్‌చెరు నియోజకవర్గ అధ్యక్షులు కంజర్ల కృష్ణమూర్తి చారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎంతో ఘనంగా దసరా పురస్కారాల కార్యక్రమాన్ని నిర్వహించిన విశ్వకర్మ ఆర్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కె.ఎం. కిరణ్ కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వబ్రాహ్మణుల అభ్యున్నతి కోసం ఆయన చేస్తున్న సేవలు ఎంతో




# విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవాలి

- మునుగోడు ఎస్సై శోభన్ బాబు
- పోలీస్ స్టేషన్ ను సందర్శించిన పాఠశాల విద్యార్థులు
- విద్యార్థులకు పోలీస్ స్టేషన్ పై అవగాహన కల్పించిన ఎస్ఐ
- డ్రగ్స్ విద్యార్థులు దూరంగా ఉండాలి

**మునుగోడు క్రైమ్ మిర్రర్:** విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టం పట్ల గౌరవం కలిగి ఉండాలని ఎస్సై శోభన్ బాబు సూచించారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు అధ్యయన పరిశీలనలో భాగంగా శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు పోలీస్ శాఖ విధులు, సమాజ పరిరక్షణ, చట్టాలపై ఎస్సై శోభన్ బాబు అవగాహన కల్పించారు. స్టేషన్‌కు వచ్చిన విద్యార్థులకు ముందుగా రిసెప్షన్, రైటర్ రూమ్, లాకప్ విభాగాలు చూపించారు.బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించడం, ఎఫ్.ఐ.ఆర్ నమోదు చేయడం, కేసుల విచారణ జరిపి కోర్టులో ఛార్జ్‌షీట్ దాఖలు చేయడం వంటి అంశాలను వివరించారు. శాంతిభద్రతల పరిరక్షణకు, సివిల్ మరియు క్రిమినల్ కేసుల విచారణలో పోలీసులు అనుసరించే పద్ధతులపై విద్యార్థులకు క్షుణ్ణంగా అర్థమయ్యేలా వివరించారు. పోలీస్ శాఖలో ఉపయోగించే వివిధ రకాల ఆయుధాలు, గూర్చి విద్యార్థులకు ప్రత్యేకంగా వివరించారు.తుపాకులు కేవలం భద్రత మరియు శాంతిభద్రతల రక్షణకేనని, అత్యంత నియమ నిబంధనలకు లోబడి, ఉన్నతాధికారుల అనుమతితోనే వీటిని ఉపయోగిస్తారని స్పష్టం చేశారు.విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టం పట్ల గౌరవం కలిగి ఉండాలని ఎస్సై సూచించారు ఆపద సమయా బిబి ల్లో 112 / 100 మరియు 1098 నంబర్లను ఎలా సంప్రదించాలో వివరించారు. సోషల్ మీడియా వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ట్రాఫిక్ నిబంధనల పాటింపు, మైనర్లు వాహనాలు నడపకూడదనే అంశాలపై స్పష్టతనిచ్చారు. గంజాయి, డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రమశిక్షణతో కూడిన భవిష్యత్తును నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు తమ సందేహాలను అడిగి తెలుసుకోగా, ఎస్సై ఓపిగ్గా సమాధానమిచ్చారు. సమాజంలో పోలీసులను మిత్రులుగా భావించాలని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, పోలీస్ సిబ్బంది మరియు,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.





# సరాకా లేబొరేటరీస్ యజమానిని వెంటనే అరెస్టు చేయాలి

మృతుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కె. రాజయ్య డిమాండ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 22:** జిన్నారం మండలం గడ్డపోతారంలోని సరాకా లేబొరేటరీస్ పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో ఇద్దరు కార్మికులు మృతి చెందగా, మరో 10 మంది వరకు గాయపడిన ఘటనపై సిఐటియు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమ యాజమాన్యం నిర్లక్ష్యం వల్లే ప్రమాదం జరిగిందని ఆరోపిస్తూ, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు కె. రాజయ్య డిమాండ్ చేశారు. ప్రమాద విషయం తెలుసుకున్న వెంటనే సిఐటియు నాయకులు పరిశ్రమను సందర్శించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రాజయ్య మాట్లాడుతూ.. కార్మికుల భద్రతను పట్టించుకోకుండా, అనుభవం లేని కార్మికులతో పనులు చేయించడం, పని ప్రదేశాల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టకపోవడం వల్లే ఇటువంటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని ఆరోపించారు. పరిశ్రమ యజమానులకు లాభాలపై ఉన్న శ్రద్ధ కార్మికుల ప్రాణాల రక్షణపై లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రమాదానికి బాధ్యులైన పరిశ్రమ యజమానిని వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మృతి చెందిన ఇద్దరు కార్మికుల కుటుంబాలకు ఒక్కొక్కరికి కోటి రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా అందించాలని, అంత్యక్రియల ఖర్చుల కోసం ఒక్కో కుటుంబానికి రూ. 2 లక్షలు చెల్లించాలని కోరారు. అంతేకాకుండా, మృతుల కుటుంబాల్లో ఒక్కొక్కరికి ప్రభుత్వ లేదా పరిశ్రమ తరఫున ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రమాదంలో గాయపడిన కార్మికులకు మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని, చికిత్సకు అయ్యే ఖర్చులన్నింటినీ పరిశ్రమ యాజమాన్యమే భరించాలని స్పష్టం చేశారు. కార్మికులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం తక్షణమే స్పందించి, సంబంధిత అధికారులు జోక్యం చేసుకోవాలని కోరారు. రాష్ట్రంలో పలు పరిశ్రమల్లో వరుసగా ప్రమాదాలు జరుగుతున్నా, యాజమాన్యాలపై కఠిన చర్యలు తీసుకోకపోవడం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతమవుతున్నాయని రాజయ్య విమర్శించారు. కార్మికుల భద్రతా నిబంధనలను కచ్చితంగా అమలు చేయించి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్మికులకు న్యాయం జరగకపోతే పరిశ్రమ ఎదుట పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, నాయకులు శేఖర్, రామకృష్ణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలకు నైతిక హక్కు లేదనడం ప్రజాస్వామ్యానికే అవమానం: కేదారి గీత

- మహాదేవపూర్ దసరా ఉత్సవాలపై రాజకీయ దుమారం
- ప్రశ్నిస్తే తప్పా.. ఓట్లడిగితే ఒప్పా
- ప్రజల హక్కులను కించపరిస్తే సహించేది లేదు: కేదారి గీత
- దసరా ఉత్సవాల నిర్వహణపై విమర్శలకు ఎదురుదాడి

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** ఎన్నికల సమయంలో ప్రజల ఓట్లు కావాలి.. కానీ ప్రజా సమస్యలపై ప్రశ్నిస్తే మాత్రం వారికి నైతిక హక్కు లేదంటారా? ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలని, ప్రజలు అడిగే ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధులు, ఉత్సవాల నిర్వాహకులపై ఉంటుందని మంథని నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు కేదారి గీత స్పష్టం చేశారు. మహాదేవపూర్ దసరా ఉత్సవాల నిర్వహణపై తలెత్తిన వివాదం నేపథ్యంలో ఓ వర్గం చేసిన వ్యాఖ్యలను ఆమె తీవ్రంగా ఖండించారు. ప్రజలను కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలను అవమానించడమేనని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలకు ఓటు వేసే హక్కు ఎంత ముఖ్యమో.. ప్రజా వ్యవహారాల్లో తప్పులు జరిగితే వాటిని ప్రశ్నించే హక్కు కూడా అంతే ముఖ్యమని కేదారి గీత పేర్కొన్నారు. ప్రజలు ప్రశ్నించడాన్ని తప్పుగా చిత్రీకరించడం, వారికి నైతిక విలువలు లేవన్నట్లుగా మాట్లాడటం ఎంతవరకు సమంజసమని నిలదీశారు. ప్రజల అభిప్రాయాలను గౌరవించాల్సింది పోయి, ప్రశ్నించే వారినే తప్పుబట్టడం ఏ విధమైన ప్రజాస్వామ్యమని ప్రశ్నించారు.

### ఉత్సవాల పేరుతో రికార్డింగ్ డ్యాన్సులా?

దసరా వంటి సంప్రదాయ పండుగలను గ్రామ గౌరవం పెరిగేలా నిర్వహించాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని ఆమె అన్నారు. అయితే ఉత్సవాల పేరుతో రికార్డింగ్ డ్యాన్సులు ఏర్పాటు చేసి గ్రామ ప్రతిష్ఠను దిగజార్చారని విమర్శించారు. పండుగల నిర్వహణపై ప్రజలకు అభ్యంతరాలు ఉంటే వాటిని వ్యక్తం చేయకూడదా? నిర్వహణలో లోపాలు కనిపిస్తే ప్రశ్నించకూడదా? అని నిలదీశారు. మహాదేవపూర్ దసరా ఉత్సవాల్లో రావణ వధ కార్యక్రమాన్ని మంత్రి సోదరుడి రాక కోసం సుమారు రెండు గంటలపాటు ఆలస్యం చేసి, వేలాది మంది ప్రజలను ఎండలో వేచి ఉండేలా చేశారన్న




ఆరోపణలపై కేదారి గీత తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు. ఒక వ్యక్తి రాక కోసం ప్రజల సమయాన్ని, ఇబ్బందులను పట్టించుకోకపోవడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. పండుగ అనేది ప్రజలందరిదని, కొందరి రాకపోకలకు అనుగుణంగా ప్రజలను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని పేర్కొన్నారు.

### ప్రజల స్థాయిని నిర్ణయించేది ఎవరు?

ప్రజలకు ప్రశ్నించే స్థాయి లేదన్నట్లుగా మాట్లాడటం అహంకార ధోరణికి నిదర్శనమని కేదారి గీత మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అత్యున్నతమని, వారి అభిప్రాయాలను తక్కువ చేసి చూడటాన్ని సహించబోమని స్పష్టం చేశారు. ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెప్పలేనప్పుడు వారినే తప్పుబట్టడం సమస్యకు పరిష్కారం కాదన్నారు. మహాదేవపూర్ దసరా ఉత్సవాల నిర్వహణపై వచ్చిన విమర్శలకు సంబంధించి నిర్వాహకులు స్పష్టత ఇవ్వాలని కేదారి గీత డిమాండ్ చేశారు. ప్రజలు లేవనెత్తిన అంశాలను పక్కదారి పట్టించకుండా, ఉత్సవాల నిర్వహణలో చోటుచేసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అంశాలపై వివరణ ఇవ్వాలని కోరారు. ఓట్లు అడిగే హక్కు ఉన్నవారికి ప్రజల ప్రశ్నలకు సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత కూడా ఉంటుంది అని కేదారి గీత స్పష్టం చేశారు.

# వాతావరణ మార్పులపై అప్రమత్తం.. నీటి పొదుపుపై కలెక్టర్ దిశానిర్దేశం!

**పాచిల్ల గ్రామసభలో పాల్గొన్న యాదాద్రి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**

**నీటి వనరుల పరిరక్షణకు ప్రాధాన్యం.. పంటల ఎంపికలో రైతులు ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని సూచన**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో :-** వాతావరణ పరిస్థితుల్లో చోటుచేసుకుంటున్న మార్పుల నేపథ్యంలో నీటి వనరుల వినియోగం, వ్యవసాయ ప్రణాళికలపై ముందస్తు అప్రమత్తత అవసరమని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు. వర్షపాతం తగ్గే పరిస్థితులు ఏర్పడితే తాగునీరు, సాగునీటి అవసరాలపై ప్రభావం పడే అవకాశం ఉన్నందున ప్రజలు, అధికారులు ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని పిలుపునిచ్చారు. శుక్రవారం గుండాల మండలం పాచిల్ల గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో కలెక్టర్ పాల్గొని వాతావరణ మార్పులు, ఎల్‌నినోకు సంబంధించిన పరిస్థితులు, నీటి లభ్యత, వ్యవసాయ రంగంపై పడే ప్రభావం, విద్యుత్ వినియోగం తదితర అంశాలపై గ్రామస్థులతో చర్చించారు.

### "నీటి పొదుపే భవిష్యత్తుకు భరోసా"!

వర్షాలు ఆశించిన స్థాయిలో కురవని పరిస్థితులు ఎదురైతే తాగునీరు, సాగునీటి సరఫరాపై ఒత్తిడి పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ వివరించారు. ఇలాంటి పరిస్థితులను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ముందస్తు ప్రణాళికలు రూపొందించి అమలు చేయాలని సూచించారు. ఇళ్లలో, వ్యవసాయ క్షేత్రాల్లో, ప్రజా అవసరాల కోసం వినియోగించే నీటిని వృథా చేయకుండా పొదుపుగా ఉపయోగించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

### "పంటల ఎంపికలో రైతులు అప్రమత్తంగా ఉండాలి"

వర్షాభావ పరిస్థితులు వ్యవసాయ రంగంపై ప్రభావం చూపే అవకాశం ఉన్నందున రైతులు పంటల ఎంపిక విషయంలో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నీటి లభ్యతను దృష్టిలో ఉంచుకుని వ్యవసాయ ప్రణాళికలు రూపొందించుకోవడం అవసరమని పేర్కొన్నారు. విద్యుత్‌ను కూడా అవసరానికి అనుగుణంగా వినియోగిస్తూ వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు.

### "ముందస్తు ప్రణాళికతోనే సవాళ్లను ఎదుర్కోవాలి"

వాతావరణ పరిస్థితులపై నిర్దిష్ట అంచనాలు, అందుబాటులో ఉన్న నీటి వనరుల వివరాలను పరిగణనలోకి తీసుకుని అధికారులు తగిన ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం కీలకం. నీటి పొదుపుపై ప్రజల్లో అవగాహన పెంపొందించడం, వ్యవసాయ అవసరాలకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా భవిష్యత్తులో ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించుకోవచ్చనే అంశాన్ని గ్రామసభలో ప్రస్తావించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారి నాగిరెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ రెడ్డి, చేనేత మరియు జౌళి శాఖ అధికారి శ్రీనివాస్, ఎంపీడీవో, తహసీల్దార్, సంబంధిత అధికారులు, గ్రామ సర్పంచ్ అల్లంశెట్టి మహేష్ ఉపసర్పంచ్ పందుల రమేష్ వాడు సభ్యులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# గంగపుత్ర సంఘం నూతన కమిటీ ఎన్నిక

**అధ్యక్షుడిగా రాసమల్ల రామమూర్తి**

**ప్రధాన కార్యదర్శిగా కొప్పు రామకృష్ణ**

**క్రైమ్ మిర్రర్,సంస్థాన్ నారాయణపురం:-** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో గంగపుత్ర సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఈ కమిటీల అధ్యక్షుడిగా రాసమల్ల రామమూర్తి, ఉపాధ్యక్షుడిగా రాసమల్ల కృష్ణ,ప్రధాన కార్యదర్శి గా కొప్పు రామకృష్ణ,కోశాధికారిగా గంగనబోయిన గోపాల్ కార్యవర్గ కమిటీ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సొసైటీ కోసం అన్ని విధాలుగా మా సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయని పేర్కొన్నారు. మాకు సహకరించిన మా గంగపుత్ర సంఘం నాయకులు కుల బంధువులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్..!

**సీఎం రేవంత్ రెడ్డితో ఆత్మీయ భేటీ.. సురేష్‌కు శుభాకాంక్షలు, ఆశీస్సులు**



**క్రైమ్ మిర్రర్, రంగారెడ్డి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు అనుముల రేవంత్ రెడ్డిని యువ నాయకుడు పెరుమాండ్ల సురేష్ దసరా పండుగ సందర్భంగా ఆత్మీయంగా కలిసినట్లు సురేష్ వెల్లడించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రితో మాట్లాడటం తనకు ఎంతో సంతోషాన్ని, ఉత్సాహాన్ని ఇచ్చిందని ఆయన పేర్కొన్నారు. దసరా పండుగ వేళ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలవడం తనకు ప్రత్యేక అనుభూతిని కలిగించిందని సురేష్ తెలిపారు. సీఎం తనతో ఆప్యాయంగా మాట్లాడటం, శుభాకాంక్షలు తెలియజేయడం, ఆశీస్సులు అందించడం తనకు ఎంతో ఆనందాన్ని ఇచ్చిందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం, ప్రజల కోసం పనిచేసే తీరు తనకు స్ఫూర్తినిస్తాయని సురేష్ అన్నారు. ఆయనను కలిసిన సందర్భం తనలో మరింత ఉత్సాహాన్ని నింపిందని తెలిపారు. కాగా, పెరుమాండ్ల సురేష్ ఎంబీఏ, బీఈడీ విద్యార్హతలు కలిగి ఉన్నట్లు తన పరిచయంలో పేర్కొన్నారు. ఆయన రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలానికి చెందిన యువ నాయకుడిగా గుర్తింపు పొందారు.



## మాదాపూర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి....

**క్రైమ్ మిర్రర్ మాదాపూర్ :** మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైంది. పోలీసుల వివరాల ప్రకారం, సీఓడీ జంక్షన్ ఎదురుగా పిల్లర్ నంబర్ 1739 సమీపంలో గురువారం సాయంత్రం 4 గంటల సమయంలో సుమారు 45 నుంచి 50 ఏళ్ల వయస్సు గల వ్యక్తి మృతదేహాన్ని గుర్తించారు. అతను భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు ప్రాథమికంగా తెలుస్తోంది. అనారోగ్య కారణాలతో మృతి చెంది ఉండవచ్చని పోలీసులు భావిస్తున్నారు. మృతుడి వివరాలు తెలిసిన వారు సమాచారం కోసం 8712580061, 8712663109 మాదాపూర్ పోలీసులను సంప్రదించాలని పోలీసులు కోరారు.

## బీజేవైఎం రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నక్క శివకుమార్ నియామకం.



**క్రైమ్ మిర్రర్ సైబరాబాద్:** భారతీయ జనతా యువ మోర్చా (బీజేవైఎం ) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడిగా నక్క శివకుమార్ నియమితులయ్యారు. తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతలు అప్పగించిన రంగారెడ్డి జిల్లా యువ మోర్చా అధ్యక్షులు శ్రీ సాయిరాం గౌడ్ గారికి, బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు శ్రీ వానేపల్లి శ్రీనివాస్ రెడ్డి గారికి నక్క శివకుమార్ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, యువత ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, బీజేపీ సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పని చేస్తానని ఆయన తెలిపారు.

## పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలలి



**నూతనకల్ (క్రైమ్ మిర్రర్):** పట్టభద్రులైన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని నల్లగొండ ఖమ్మం వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఏనుగుల రాకేష్ రెడ్డికి మద్దతు తెలపాలని ఎర్రపహాడ్ సర్పంచ్ గాడుదుల లింగరాజు యాదవ్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో మాట్లాడుతూ విద్యావంతుడైన రాకేష్ రెడ్డి ని గెలిపించినట్లయితే నిరుద్యోగుల పట్ల పోరాటం చేసి వారి సమస్యలను పరిష్కరించే విధంగా ప్రభుత్వాలపై పోరాడతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరుగు అంజయ్య నాగరాజు అనిల్ లింగన్న మోజుష్ లక్ష్మణ్ వెంకన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల విధులు.. ఆయుధాల ప్రదర్శన

- విద్యార్థులకు పోలీస్ శాఖ పనితీరుపై అవగాహన
- భూపాలపల్లిలో పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా ఓపెన్ హౌస్
- 500 మంది విద్యార్థులకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన
- సైబర్ నేరాల నివారణ, మహిళల భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ప్రత్యేక వివరణ

**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి ప్రతినిధి:** పోలీస్ శాఖ విధులు, నేరాల దర్యాప్తు తీరు, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, ప్రజల భద్రత కోసం పోలీసులు వినియోగించే పరికరాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే లక్ష్యంతో భూపాలపల్లి జిల్లా పోలీస్ కార్యాలయంలో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పోలీస్ ఫ్లాగ్ డే వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్, ఐపీఎస్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థినీ, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



### ఆయుధాల ప్రదర్శన.. పోలీసుల విధులపై వివరణ

కార్యక్రమంలో భాగంగా ఏకే-47, ఎస్ఎల్ఆర్, కార్బైన్, 9 ఎంఎం పిస్టల్ తదితర ఆయుధాలను ప్రదర్శించి వాటి వినియోగం, పనితీరుపై అధికారులు విద్యార్థులకు వివరించారు. పోలీస్ శాఖలోని వివిధ విభాగాల విధులు, నేరాల నియంత్రణ, నేరస్థుల గుర్తింపు, దర్యాప్తు ప్రక్రియ గురించి అవగాహన కల్పించారు. సీసీ కెమెరాల ప్రాధాన్యం, ఫింగర్‌ప్రింట్ వ్యవస్థ, క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్, బాంబు స్క్వాడ్ పనితీరును వివరించారు. ఆధునిక సాంకేతిక పరికరాల పనితీరును ప్రత్యక్షంగా ప్రదర్శించడంతో విద్యార్థులు ఆసక్తిగా తిలకించారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసే విధానం, అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల సహాయం పొందే మార్గాలను అధికారులు వివరించారు.

### సైబర్ నేరాలపై అప్రమత్తత అవసరం

ప్రస్తుత కాలంలో పెరుగుతున్న సైబర్ నేరాల పట్ల విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, అనుమానాస్పద లింకులు, ఆన్‌లైన్ మోసాల విషయంలో జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. సైబర్ మోసానికి గురైతే ఆలస్యం చేయకుండా 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని సూచించారు. అలాగే ట్రాఫిక్ నిబంధనలు పాటించడం, గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు దూరంగా ఉండడం, మహిళలు, బాలికల భద్రత కోసం పనిచేస్తున్న షీ టీమ్స్, భరోసా కేంద్రం సేవల గురించి వివరించారు. అత్యవసర పరిస్థితుల్లో పోలీస్ సహాయం కోసం డయల్ 112ను సంప్రదించాలని తెలిపారు.

### చట్టాలపై అవగాహన పెంచుకోవాలి: ఎస్పీ

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ మాట్లాడుతూ.. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. పోలీస్ అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ, వారి సేవా స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. విద్యార్థులు చిన్నతనం నుంచే చట్టాలపై అవగాహన పెంపొందించుకోవాలని, ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. సమాజంలో బాధ్యతాయుత పౌరులుగా ఎదిగేందుకు క్రమశిక్షణ, చట్టాల పట్ల గౌరవం ఎంతో అవసరమని తెలిపారు.

### విద్యార్థుల సందేహాలకు సమాధానాలు

ఓపెన్ హౌస్ కార్యక్రమంలో విద్యార్థులు పోలీస్ విధులు, నేరాల దర్యాప్తు, ఆయుధాలు, సాంకేతిక పరికరాల పనితీరుపై అడిగిన ప్రశ్నలకు అధికారులు సమాధానాలు ఇచ్చారు. పోలీస్ శాఖ పనితీరును ప్రత్యక్షంగా తెలుసుకునే అవకాశం కల్పించిన ఈ కార్యక్రమం విద్యార్థుల్లో ఆసక్తిని పెంచింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, సీఐ శ్రీనివాస్, ఆర్ఐలు, ఆర్ఎస్ఐలు, అధ్యాపక బృందం, పోలీస్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# శబరిమలై కి కిష్టారెడ్డిపేట నుండి అయ్యప్ప స్వాముల పాదయాత్ర

- సనాతన ధర్మ పరిరక్షణకు యువత ముందుకు రావడం అభినందనీయం
- బీరంగూడ డివిజన్ బిజెపి పార్టీ అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్

**పటాన్‌చెరు, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి అక్టోబర్ 23:** శబరిమలై శ్రీ అయ్యప్ప స్వామి దర్శనార్థం సుమారు 1,300 కిలోమీటర్ల పాదయాత్రకు సిద్ధమవుతున్న గురుస్వాములకు బీరంగూడ డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఈర్ల రాజు ముదిరాజ్ శుభాకాంక్షలు తెలిపారు. పటాన్‌చెరు నియోజకవర్గంలోని కిష్టారెడ్డిపేట్ గ్రామం నుంచి తెల్లాపూర్‌కు చెందిన శ్రీకాంత్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో, మాజీ ఎంపిపి దండ్ల సునీత సత్యనారాయణ కుమారుడు దండ్ల కిరణ్ కుమార్ గురుస్వామి తన మిత్రులతో కలిసి ఈ యాత్ర చేపట్టనున్నారు. అక్టోబర్ 24న శనివారం ఉదయం 8 గంటలకు కిష్టారెడ్డిపేట్ దుర్గామాత ఆలయం నుంచి పాదయాత్ర ప్రారంభం కానుంది. గ్రామానికి చెందిన సుమారు 15 మంది అయ్యప్ప మాలధారులు ఈ యాత్రలో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా గురుస్వాములు ఈర్ల రాజు ముదిరాజ్‌ను ఆయన నివాసంలో కలిసి యాత్ర ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు మాట్లాడుతూ.. అయ్యప్ప మాలధారణ కేవలం ఆచారం మాత్రమే కాదని, భక్తి, నియమనిష్ఠలు, ఆత్మనిగ్రహం, సమానత్వం, సోదరభావం, సేవాభావాన్ని నేర్పించే పవిత్రమైన ఆధ్యాత్మిక మార్గమని పేర్కొన్నారు. చిన్న వయసులోనే అయ్యప్ప స్వామిపై అపారమైన భక్తితో సుదీర్ఘ పాదయాత్రకు సంకల్పించడం అభినందనీయమన్నారు. సనాతన ధర్మంపై గౌరవంతో యువత ఆధ్యాత్మిక మార్గంలో ముందుకు సాగడం సమాజానికి స్ఫూర్తిదాయకమని తెలిపారు. అయ్యప్ప దీక్ష ప్రతి ఒక్కరిలో క్రమశిక్షణ, సహనం, నిష్ఠ, సేవాభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొంటూ, 'స్వామియే శరణం అయ్యప్ప' నామస్మరణతో భక్తిశ్రద్ధలతో యాత్ర కొనసాగించాలని గురుస్వాములకు సూచించారు. పాదయాత్రలో పాల్గొంటున్న ప్రతి ఒక్కరిపై శ్రీ మణికంఠుని ఆశీస్సులు ఉండాలని, ఎలాంటి ఆటంకాలు లేకుండా ఆరోగ్యంగా, క్షేమంగా శబరిమలై చేరుకుని స్వామివారి దర్శనం చేసుకోవాలని ఆకాంక్షించారు. యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని క్షేమంగా తిరిగి రావాలని గురుస్వాములకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు ఈర్ల రాజు.



## చందానగర్‌లో గుర్తు తెలియని వ్యక్తి మృతి



**క్రైమ్ మిర్రర్ చందానగర్:** చందానగర్ పీఎస్ పరిధిలోని శ్రీదేవి థియేటర్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (65-70 ఏళ్లు) మృతి చెంది ఉన్నాడు. పెట్రోలింగ్‌లో ఉన్న హెచ్ సీ రాజేందర్‌కు డయల్ 100 ద్వారా సమాచారం అందడంతో ఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతుడు ఎచ్ డీ ఎఫ్ సీ , ఆక్సిస్ ఎటిఎం ల మధ్య క్రీమ్ బ్లూ షర్ట్, బ్లాక్ ప్యాంట్‌లో పడి ఉన్నాడు. స్థానికుల వివరాల ప్రకారం మృతుడు గత 3 నెలలుగా ఆ ప్రాంతంలో భిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. అనారోగ్యంతో మృతి చెందినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు.

## పోలీస్ స్టేషన్ ని తనిఖీ చేసిన డిఎస్పీ ప్రసన్నకుమార్



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** వార్షిక తనిఖీలలో భాగంగా నూతనకల్ పోలీస్ స్టేషన్ను శుక్రవారం సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్ తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రికార్డులను పరిశీలించి పోలీస్ స్టేషన్ కి వచ్చే బాధితులకు సత్వర న్యాయం చేయాలని ఆదేశించారు. పెండింగ్ కేసులు లేకుండా చూసుకోవాలని సామాన్యులకు న్యాయం అందేలా చూడాలని సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో తుంగతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఉపేందర్ రావు,ఎస్ఐ నాగరాజు సిబ్బంది పాల్గొన్నారు.

## కమాన్‌పూర్ మండల కేంద్రానికి చెందిన హెల్పింగ్ హాండ్స్ సంస్థ అధ్యక్షులు నారగోని సతీష్ గౌడ్ పుట్టినరోజు వేడుకలు







**పెద్దపల్లి జిల్లా క్రైమ్ మిర్రర్ అక్టోబర్ 23 న్యూస్:** శుక్రవారం కమాన్‌పూర్ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులకు 23 రకాల నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ చేతుల మీదుగా ఈ సరుకులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ రంగు సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. హెల్పింగ్ హాండ్స్ సంస్థను స్థాపించిన నారగోని సతీష్ గౌడ్ సంస్థ ద్వారా ఎంతోమందికి వివిధ రూపాల్లో సహాయ సహకారాలు అందిస్తూ సామాజిక సేవలో తనవంతు పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. పుట్టినరోజు వేడుకలను ఆడంబరాలకు పరిమితం చేయకుండా, సమాజానికి సేవలందించే పారిశుద్ధ్య కార్మికులకు నిత్యావసర సరుకులు అందించడం గొప్ప విషయమని పేర్కొన్నారు. గ్రామ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ్య కార్మికుల సేవలు ఎంతో కీలకమని, వారి శ్రమను గుర్తించి గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తిగా నిలుస్తాయని పేర్కొంటూ, నారగోని సతీష్ గౌడ్‌ను అభినందించి శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ గ్రామ ఉపసర్పంచ్ మహమ్మద్ రఫిక్ సోహెల్ తో పాటు హెల్పింగ్ హాండ్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్వామియే శరణం అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగిన కందవాడ గ్రామం

- గురుస్వామి ఉమాశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో మహా పడిపూజ - కందవాడ నుండి శబరిమలకు 50 మంది అయ్యప్పల మహా పాదయాత్ర
- శబరీష భక్త సమాజం విష్ణువర్ధన్ రెడ్డి గురుస్వామి భజనతో భక్తి పారవశ్యంలో కందవాడ



**క్రైమ్ మిర్రర్ శంకర్ పల్లి :** చేవెళ్ళ మండలం కందవాడ గ్రామం శుక్రవారం స్వామియే శరణం అయ్యప్ప శరణు ఘోషతో మారుమోగింది. కందవాడ గ్రామ వాస్తవ్యులు ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో 5వ సారి నిర్వహిస్తున్న మహా శబరిమల పాదయాత్ర సందర్భంగా మహా పడిపూజ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు.కందవాడ గ్రామం నుండి శబరిమల సన్నిధానం వరకు 50 మంది అయ్యప్ప స్వాముల బృందం కాలినడకన మహా పాదయాత్ర చేపట్టడం గ్రామ చరిత్రలోనే రికార్డు. 5 సంవత్సరాల క్రితం 5 మంది స్వాములతో ప్రారంభమైన ఈ పాదయాత్ర, నేడు గురుస్వామి ఉమాశంకర్ రెడ్డి కృషితో 50 మందికి చేరడం విశేషం. ఇది కందవాడ గ్రామానికి గర్వకారణం. శుక్రవారం ఉదయం 10 గంటలకు స్థానిక హనుమాన్ ఆలయం ప్రాంగణంలో అయ్యప్ప స్వామి మహా పడిపూజ నిర్వహించారు. 18 మెట్లకు ప్రతీకగా ఏర్పాటు చేసిన పడికి గురుస్వామి ఉమాశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 మంది స్వాములు ప్రత్యేక పూజలు చేశారు. ఇరుముడి కట్టుకుని, కొబ్బరికాయలు కొట్టి పడిపూజను పూర్తి చేశారు. ఈ సందర్భంగా గురుస్వామి ఉమాశంకర్ రెడ్డి మాట్లాడుతూ, "అయ్యప్ప స్వామి దయతో 5వ సారి పాదయాత్రకు వెళ్తున్నాం. కందవాడ గ్రామం సుభిక్షంగా ఉండాలని, గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు కలగాలని స్వామి వారిని వేడుకుంటూ ఈ యాత్ర చేస్తున్నాం. 41 రోజుల కఠిన దీక్షతో ఈ యాత్ర సాగుతుంది" అని అన్నారు.

**భజన కార్యక్రమంతో మారుమోగిన గ్రామం:**

ఈ పడిపూజ అనంతరం శబరీష భక్త సమాజం, శంకర్ పల్లికి చెందిన విష్ణువర్ధన్ రెడ్డి గురుస్వామి ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. విష్ణువర్ధన్ రెడ్డి గురుస్వామి బృందం చేసిన అయ్యప్ప భజనలతో కందవాడ గ్రామం మొత్తం భక్తి పారవశ్యంలో మునిగిపోయింది. "స్వామియే శరణం అయ్యప్ప, హరిహర సుతనే శరణం, కన్నె మూల గణపతి భగవానే శరణం" అంటూ చేసిన భజనలకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై తన్మయత్వంతో పాల్గొన్నారు.విష్ణువర్ధన్ రెడ్డి గురుస్వామి మాట్లాడుతూ, "ఉమాశంకర్ రెడ్డి గురుస్వామి 5 ఏళ్లుగా క్రమం తప్పకుండా పాదయాత్ర చేయడం గొప్ప విషయం. వారి భక్తి అందరికీ ఆదర్శం. 50 మంది స్వాముల యాత్ర విజయవంతం కావాలని కోరుకుంటున్నాను" అని అన్నారు.

**గ్రామస్తుల భారీ హాజరు:**

ఈ కార్యక్రమానికి కందవాడ గ్రామ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. అయ్యప్ప పూజ మండపం విద్యుత్ దీపాలతో, పూలమాలలతో అందంగా అలంకరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దాదాపు 500 మంది అన్నప్రసాదం స్వీకరించారు.శుక్రవారం సాయంత్రం 50 మంది అయ్యప్పల బృందం కందవాడ నుండి శబరిమలకు బయలుదేరనుంది. ఈ యాత్ర 300రోజుల పాటు సాగి స్వామి దర్శనం చేసుకుని తిరిగి వస్తుందని గురుస్వామి తెలిపారు.ఈ మహా పడిపూజ, భజన కార్యక్రమం కందవాడ గ్రామంలో ఆధ్యాత్మిక శోభను నింపిందని, గ్రామ ఐక్యతకు నిదర్శనంగా నిలిచిందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై కాంగ్రెస్ గురి!

**గుండాలలో బీర్ల ఐలయ్య సమక్షంలో ఎన్నికల సమరానికి సన్నాహాలు.. అభ్యర్థి గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం!**



**క్రైమ్ మిర్రర్, యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో:-** పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సమరానికి సిద్ధమవుతున్నాయి. ప్రచారాన్ని ముమ్మరం చేసి, పట్టభద్రులను నేరుగా కలిసి మద్దతు కూడగట్టాలని పార్టీ నాయకత్వం దిశానిర్దేశం చేస్తోంది. ఇందులో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా గుండాల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నల్గొండ--ఖమ్మం--వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశం నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమావేశంలో పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పలు సూచనలు చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి విజయానికి పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. పట్టభద్రులను కలిసి కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతు కోరాలని, ప్రచార కార్యక్రమాలను ప్రణాళికాబద్ధంగా ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి విజయానికి ప్రతి నాయకుడు, కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు.

**"అనంతరంలో ఇందిరమ్మ ఇంటికి భూమిపూజ"**

ఎన్నికల సన్నాహక సమావేశం అనంతరం గుండాల మండలంలోని అనంతరం గ్రామంలో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి బీర్ల ఐలయ్య భూమిపూజ నిర్వహించి, ముగ్గు పోశారు. అర్హులైన పేదలకు సొంతింటి కలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం చేపడుతున్న గృహ నిర్మాణ కార్యక్రమాల్లో భాగంగా ఈ కార్యక్రమం జరిగింది.

**"సుద్దాలలో కుటుంబానికి పరామర్శ.. శ్రీశైలానికి నివాళి"**

అనంతరం సుద్దాల గ్రామంలో అనారోగ్యంతో మృతి చెందిన బండ శ్రీశైలం కుటుంబాన్ని బీర్ల ఐలయ్య పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమాల్లో జిల్లా కార్యదర్శి పొడిచేటి వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షుడు ఏలూరు రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనమంతుల విమల వెంకటేశ్వర్లు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇమ్మడి దశరథ గుప్తా, వివిధ గ్రామాల సర్పంచులు పెండ్యాల వినోద్ కుమార్, దేవనబోయిన ఐలయ్య, గూడెపు కుమార్, అచ్చ నాగిరెడ్డి, లింగాల అనిల్ కుమార్ గౌడ్, వల్లాల రమేష్, గద్వాల ఉపేందర్, కాలి మంజుల, ఆంజనేయులు, సింగిల్ విండో డైరెక్టర్లు నూనమంతుల యాదయ్య, పొన్నగాని నారాయణ, అన్నెపర్తి యాదగిరితో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## రామప్ప దేవాలయంను సందర్శించిన 120 మంది జూనియర్ డాక్టర్స్

**వెంకటాపూర్( రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 23:** మండలం లోని పాలంపేట గ్రామంలోని రామప్ప దేవాలయాన్ని శుక్రవారం వివిధ మెడికల్ కాలేజీల విద్యార్థులు 120 మంది దర్శించుకున్నారు. సేవాంకుర్ భారత్ వారిచే "దేశం కోసం - మూడు రోజులు" కార్యక్రమంలో భాగంగా ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం లోని ఎనిమిది ఆదివాసీ గ్రామాలలో వైద్య శిబిరాలు నిర్వహించడానికి విచ్చేసిన తెలంగాణలోని పదహారు వైద్య కళాశాల విద్యార్థులు మరియు వైద్యుల బృందం ప్రపంచ వారసత్వ సంపద గా గుర్తింపు పొందిన రామప్ప దేవాలయం సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్ వారికి ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు. వారికి టూరిజం గైడ్ గోరంట్ల విజయ్ కుమార్, స్టేట్ గైడ్ శశి, ఆలయ చరిత్ర, శిల్పకళ వైభవం, కాకతీయుల చరిత్ర గురించి వివరించారు. . అనంతరం రామప్ప చెరువును సందర్శించి పర్యాటక శాఖ బోట్లలో బోటింగ్ చేశారు. వారి వెంట లయన్స్ క్లబ్ సభ్యులు పింగళి నాగరాజు, ఈవో ఇమ్మడి భాస్కర్, ఎన్ ఎస్ ఎస్ సభ్యులు తాల్ల సమ్మయ్య, బోడ మహేందర్, టూరిస్ట్ పోలీసులు శ్రీనివాస్, దశరథ్, శ్రీకాంత్, పురావస్తు, దేవాదాయ, టూరిజం శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ఈనెల 26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**నూతనకల్( క్రైమ్ మిర్రర్):** ఈనెల 26న మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరుగుతుందని ఎంపీడీవో పి. సునీత తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 12-30 గంటలకు మండల ప్రత్యేక అధికారి భారతి అధ్యక్షతన నిర్వహించటం జరుగుతుందని తెలిపారు. సమావేశానికి మండలం లోని సర్పంచ్ లు హాజరు కావాలని కోరారు.అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు పూర్తి సమాచారం నివేదికలతో హాజరు కావాలని ఆదేశించారు.

# వారసత్వ సంపద పరిరక్షణలో యువత భాగస్వాములు కావాలి

**రామప్పలో 12 రోజుల ప్రపంచ వారసత్వ స్వచ్ఛంద సేవా శిబిరం**

**సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ పకులపతి శ్రీనివాస్**




**వెంకటాపూర్ (రామప్ప), క్రైమ్ మిర్రర్, అక్టోబర్ 23:** చరిత్ర, సంస్కృతి, వారసత్వ సంపదపై యువత అవగాహన పెంచుకొని, వాటి ప్రాధాన్యాన్ని ఇతరులకు తెలియజేయాలని సమ్మక్క సారలమ్మ కేంద్రీయ గిరిజన విశ్వవిద్యాలయ ఉపకులపతి శ్రీనివాస్ సూచించారు. తెలంగాణ పర్యాటక శాఖ సౌజన్యంతో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రామప్పలో నిర్వహిస్తున్న ప్రపంచ వారసత్వ స్వచ్ఛంద సేవా శిబిరం--2026 కార్యక్రమానికి శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. జిల్లా పర్యాటక నోడల్ అధికారి డాక్టర్ ఎ. ధర్మానాయక్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. దేశంలోని 10 రాష్ట్రాలకు చెందిన 35 మంది స్వచ్ఛంద సేవకులు ఈ 12 రోజుల శిక్షణ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా ఉపకులపతి శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యాటకం, సంస్కృతి, వారసత్వం, భూగర్భ శాస్త్రం వంటి పలు అంశాలను తెలుసుకునేందుకు ఈ శిబిరం విద్యార్థులకు ఉపయోగపడుతుందని అన్నారు. యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, నేర్చుకున్న విషయాలను ఇతరులతో పంచుకోవాలని సూచించారు. చారిత్రక ప్రదేశాల విశిష్టతను విస్తృతంగా ప్రచారం చేస్తూ, వారసత్వ సంపద పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. జిల్లా పర్యాటక నోడల్ అధికారి డాక్టర్ ఎ. ధర్మానాయక్ మాట్లాడుతూ, శిబిరం నిర్వహణకు పర్యాటక శాఖ తరపున అన్ని విధాలా సహకారం అందిస్తామని తెలిపారు. పర్యాటక పోలీసుల ద్వారా భద్రత కల్పిస్తామని పేర్కొన్నారు. రామప్పకు ప్రపంచ వారసత్వ గుర్తింపు లభించినప్పటి నుంచి వరుసగా ఐదో ఏడాది ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నారు. రామప్పకు గుర్తింపు సాధించడంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ చేసిన కృషి, పోషించిన పాత్రను కార్యక్రమంలో వివరించారు. శిబిరంలో కల్పించే సౌకర్యాలు, విద్యార్థులు పాటించాల్సిన నియమాలపై అవగాహన కల్పించారు. చరిత్రను తెలుసుకోవడం, వారసత్వ సంపదను పరిరక్షించడం, నేర్చుకున్న విషయాలను ఇతరులతో పంచుకోవడం ద్వారా చారిత్రక ప్రదేశాలకు మరింత ప్రాచుర్యం కల్పించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రతినిధి ప్రొఫెసర్ పాండురంగారావు, శిబిర సమన్వయకర్త శ్రీధర్ రావు, భారత పురావస్తు సర్వేక్షణ శాఖ పరిరక్షణ సహాయకుడు భార్గవ్, ప్రదీప్ బాబు, పర్యాటక శాఖ సహాయ పర్యాటక ప్రోత్సాహక అధికారి డాక్టర్ కుసుమ సూర్యకిరణ్, యోగ గురువు యోగి రాంబాబు, ఆలయ పూజారులు హరీష్ శర్మ, ఉమాశంకర్,, పర్యాటక మార్గదర్శకులు గోరంటల విజయ్ కుమార్, పర్యాటక శాఖ పోలీసులు, శ్రీనివాస్, శ్రీకాంత్, దశరథ్, పర్యాటక సిబ్బంది, దేవస్థానం సిబ్బంది, పురావస్తు శాఖ సిబ్బంది, , వివిధ రాష్ట్రాల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తే కఠిన చర్యలు

**ప్రైవేట్ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలి   జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్**

**లింగ నిష్పత్తి మెరుగుదలకు నిరంతర పర్యవేక్షణ, ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** నాగర్ కర్నూల్ జిల్లాలో గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలను నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ హెచ్చరించారు. ప్రైవేట్ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో లింగ నిష్పత్తిని మెరుగుపరిచేందుకు నిరంతర పర్యవేక్షణతో పాటు ప్రజల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ అధ్యక్షతన క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ వైద్యులు, ఆస్పత్రుల నిర్వాహకులతో సమావేశమై క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ల నమోదు, నిర్వహణ, ప్రభుత్వ నిబంధనల అమలుపై సమీక్షించారు. నూతన అనుమతుల కోసం దరఖాస్తు చేసుకున్న 13 ప్రైవేట్ ఆస్పత్రులు, 6 స్కానింగ్ కేంద్రాల దరఖాస్తులను పరిశీలించి, చర్చించిన అనంతరం అనుమతులు మంజూరు చేశారు. గర్భస్థ శిశువు లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించినా, ప్రోత్సహించినా లేదా వాటికి సహకరించినా ఉపేక్షించేది లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. ఇలాంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, ఆస్పత్రులు, స్కానింగ్ కేంద్రాలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించే వైద్య సంస్థలపై చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రైవేట్ ఆస్పత్రుల గైనకాలజిస్టులు తల్లి, శిశువు ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వైద్య ప్రమాణాలను పాటిస్తూ సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యత ఇవ్వాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా రిజిస్ట్రేషన్ అథారిటీ, జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీల సభ్యులతో సమీక్ష నిర్వహించి, జిల్లాలో అనుమతులతో పనిచేస్తున్న ఆస్పత్రులు, స్కానింగ్ కేంద్రాల వివరాలను తెలుసుకున్నారు. రెన్యువల్ కోసం దరఖాస్తు చేసుకున్న సంస్థలను క్షేత్రస్థాయిలో క్షుణ్ణంగా పరిశీలించి, నిర్దేశిత ప్రమాణాలను పాటిస్తున్నట్లు నిర్ధారించిన తర్వాతే అనుమతుల పునరుద్ధరణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ చట్ట నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ సివిల్ జడ్జి నిహారిక, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ దేవ సహాయం, అదనపు ఎస్పీ వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, జిల్లా ప్రైవేట్ ఆస్పత్రుల అధ్యక్షుడు డాక్టర్ చెన్నయ్య, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవి నాయక్, ప్రైవేట్ ఆస్పత్రుల వైద్యులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

**మిషన్ భగీరథ, నీటిపారుదల, భూగర్భ జల శాఖల అధికారులకు జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశం**



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి (నాగర్ కర్నూల్):** సూపర్ ఎల్ నియో ప్రభావంతో రానున్న రోజుల్లో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ప్రణాళికాబద్ధంగా నీటి సరఫరాను కొనసాగించాలని జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ మిషన్ భగీరథ, నీటిపారుదల, భూగర్భ జల శాఖల అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలు అడుగంటుతున్న నేపథ్యంలో అందుబాటులో ఉన్న నీటిని పొదుపుగా వినియోగించుకోవాలని, తాగునీరు వృథా కాకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో మిషన్ భగీరథ నీటిపారుదల భూగర్భ జల సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ త్రాగునీటి సరఫరాపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో తాగునీటి లభ్యత, రిజర్వాయర్లలో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితి, రానున్న రోజుల్లో తాగునీటి సరఫరాకు చేపట్టాల్సిన ముందస్తు చర్యలపై సమీక్షించారు. నార్లాపూర్, ఎల్లూరు రిజర్వాయర్లను ఎప్పటికప్పుడు పూర్తి సామర్థ్యంతో ఉంచేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో వ్యవసాయ అవసరాలకు నీరు అందుబాటులో ఉంటుందని రైతులకు ఎలాంటి హామీలు ఇవ్వవద్దని స్పష్టం చేశారు. తాగునీటి అవసరాలకు మాత్రమే నీటి లభ్యత ఉందనే విషయాన్ని రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. ఎల్లూరు నుంచి కేఎల్ఐ పంపుసెట్ల ద్వారా తాగునీటి సరఫరాకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కడా తాగునీటి సరఫరాకు అంతరాయం కలగకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భూగర్భ జలాలు కూడా క్రమంగా అడుగంటుతున్న నేపథ్యంలో మిషన్ భగీరథ ద్వారా సరఫరా అవుతున్న నీరు వృథా కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఎక్కడైనా మిషన్ భగీరథ పైపులైన్లు పగిలినా, లీకేజీల కారణంగా నీరు వృథాగా పోతున్నా అధికారులు వెంటనే స్పందించి మరమ్మతులు చేపట్టాలని ఆదేశించారు. నీటి వృథాను అరికట్టి ప్రజలకు నిరంతరాయంగా తాగునీరు అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**నీటి పొదుపుపై గ్రామస్థాయిలో అవగాహన కల్పించాలి....**

ప్రస్తుతం శ్రీశైలం రిజర్వాయర్‌లో 57 టీఎంసీల నీరు మాత్రమే అందుబాటులో ఉందని, డెడ్ స్టోరేజీ 30 టీఎంసీలుగా ఉంటుందని కలెక్టర్ పేర్కొన్నారు. రిజర్వాయర్లలో నీటి నిల్వల పరిస్థితిని జిల్లా ప్రజలకు, రైతులకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని సూచించారు. నీటిని వృథా చేయకుండా పొదుపుగా వినియోగించుకోవడంపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అదేవిధంగా భూగర్భ జలాల వినియోగంలోనూ జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని, భూగర్భ జలాలు వృథా కాకుండా అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రానున్న రోజుల్లో తాగునీటి ఎద్దడి తలెత్తకుండా ముందస్తు ప్రణాళికతో పనిచేస్తూ ప్రజలకు తాగునీటిని నిరంతరాయంగా అందించేందుకు అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ హేమంత కేశవ్ పాటీల్ ఆదేశించారు. ఈ సమావేశంలో ఈఈలు, డిఇలు, ఎఈలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**అక్టోబర్ 31 వరకు క్యాచప్ వ్యాక్సినేషన్ కార్యక్రమం**

**పిల్లలందరికీ టీకాలు అందించాలని డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ ఆదేశం**

**మంచిర్యాల అక్టోబర్ 23 ( క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ నరేందర్ రాథోడ్, ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్‌తో కలిసి శుక్రవారం మందమర్రి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంతో పాటు ఊరు మందమర్రి ఆయుష్మాన్ ఆరోగ్య ఉపకేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ రోగులకు అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించి, వైద్యాధికారులు, సిబ్బందికి పలు ముఖ్యమైన సూచనలు, ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా డీఎంహెచ్ఓ డాక్టర్ నరేందర్ రాథోడ్ మాట్లాడుతూ.. జిల్లాలో ఈ రోజు నుండి అక్టోబర్ 31 వరకు "క్యాచప్ వ్యాక్సినేషన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా జిల్లాలోని కొత్తగా వచ్చిన పిల్లలు, గతంలో టీకాలు మిస్సయిన పిల్లలందరినీ గుర్తించి వ్యాక్సినేషన్ పూర్తి చేయాలని ఆదేశించారు. టీకాలు పిల్లల ఆరోగ్యానికి శ్రీరామరక్ష లాంటివని, జిల్లాలోని ఉపకేంద్రాల పరిధిలోని ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు తమ పరిధిలోని పిల్లల జాబితాను సిద్ధంగా ఉంచుకొని సరైన పద్ధతిలో వ్యాక్సినేషన్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఉదయం పూట సర్వే కార్యక్రమాల్లో పాల్గొని కుష్టు వ్యాధిగ్రస్తులను ముమ్మరంగా గుర్తించే చర్యలు చేపట్టాలని ఆదేశించారు. వాతావరణ మార్పులతో వచ్చే దగ్గు, జలుబు, వైరల్ జ్వరాలు, అలాగే దోమల వల్ల ప్రబలే మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వంటి కీటకజనిత వ్యాధులు




విస్తరించకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. స్థానిక సర్పంచులు, గ్రామపంచాయతీలు, మున్సిపల్ అధికారులు, కార్పొరేటర్ల భాగస్వామ్యంతో పరిసరాల పరిశుభ్రతను పాటించేలా చూడాలన్నారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, కాచి వడబోసిన/గోరువెచ్చని నీటిని తాగి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. సందర్శనలో భాగంగా ఆసుపత్రిలోని రికార్డులను, వివరములను పరిశీలించిన డీఎంహెచ్ఓ, స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో గర్భవతులకు, పిల్లలకు అందిస్తున్న పౌష్టికాహారాన్ని తనిఖీ చేశారు. 'స్వచ్ఛ భారత్'లో భాగంగా ఉపకేంద్రం ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవాలని, జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లు, వైద్య సిబ్బంది సమయపాలన పాటిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని, సమన్వయంతో సేవలందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ లక్ష్మీప్రసన్న, జిల్లా మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు, సిహెచ్ఓలు నామదేవ్, పుట్ట సత్తయ్య, శ్రీనివాస్, అల్లాడి శ్రీనివాస్, విజయ, మధు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు మరియు ఇతర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# డిండి ప్రాజెక్టుకు ఏదుల రిజర్వాయర్ నుండి నీళ్లు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం :

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు అందుకు సహకరించిన మండలి చైర్మన్ మంత్రులు ఎమ్మెల్యేలకు ధన్యవాదములు.**

**కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్**



**క్రైమ్ మిర్రర్, సంస్థాన్ నారాయణపురం:-** డిండి ఎత్తిపోతల ప్రాజెక్టు కు ఏదుల రిజర్వాయర్ నుండి నీళ్లు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం పట్ల కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు జక్కలి ఐలయ్య యాదవ్ హర్షం వ్యక్తం చేశారు. పాలమూరు జిల్లా వాసులు డిండి ప్రాజెక్టుపై చేసిన వివాదాస్పద వ్యాఖ్యలతో మునుగోడు దేవరకొండ నియోజకవర్గ ప్రజలు ఫ్లోరోసిస్ బాధితులు ఎంతో ఆందోళన చెందారని తెలిపారు. సాగు నీటి ప్రాజెక్టులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన సమీక్ష సమావేశంలో గతంలో క్యాబినెట్ లో చేసిన తీర్మానం అనుగుణంగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులోని ఏదుల రిజర్వాయర్ నుంచి డిండి ఎత్తిపోతల ప్రాజెక్టుకు 0.5 టిఎంసి చొప్పున 60 రోజులపాటు 30 టీఎంసీలు ఇవ్వాలని మరోసారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన నిర్ణయం తీసుకోవడం .పంప్ హౌస్ .టన్నెల్ ఇతర పనులు ప్రారంభించాలని ముఖ్యమంత్రి ఆదేశించడం ప్రభుత్వ నిబద్ధతను తెలియజేస్తుందన్నారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుగుణంగా పనులు పూర్తయితే చర్లగూడెం ప్రాజెక్ట్ వరకు నీళ్లు వస్తాయని దీంతో జిల్లాలో 3 లక్షల పైగా ఎకరాలకు సాగునీరు వస్తుందని దాంతో పాటు తాగునీరు వస్తుందని పేర్కొన్నారు . ఫ్లోరిన్ ఎక్కువ శాతం ఉన్న ప్రాంతానికి సాగునీరు వస్తేనే శాశ్వతంగా ఫ్లోరోసిస్ మాయమవుతుందన్నారు ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏదుల రిజర్వాయర్ నుండి డిండి ప్రాజెక్టు నీళ్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు . అందుకు కృషి చేసిన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కి జిల్లా మంత్రులు ఉత్తంకుమార్ రెడ్డికి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మునుగోడు దేవరకొండ శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డి. బాలు నాయక్ లకు ఐలయ్య యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు.

# పేద కుటుంబానికి అండగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి

**నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితుడికి రూ. 4 లక్షల ఎల్ఓసీ అందజేత**

**మునుగోడు (క్రైమ్ మిర్రర్):** మునుగోడు మండల పరిధిలోని సింగారం గ్రామానికి చెందిన నేరటి యాదయ్య తండ్రి పెద్దయ్య అనారోగ్యంతో బాధపడుతూ హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందుతున్నారు. అత్యవసర వైద్యం అందించాల్సి ఉండగా, ఆర్థిక స్తోమత లేక ఆ కుటుంబం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వెంటనే స్పందించారు. బాధితుని కుటుంబానికి అండగా నిలుస్తూ రూ. 4 లక్షల ముఖ్యమంత్రి సహాయ నిధి/వైద్యం నిమిత్తం ఎల్ఓసీ మంజూరు చేయించారు. ఈ సందర్భంగా ఎల్ఓసీ పత్రాలను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేసి, కుటుంబానికి తాను అండగా ఉంటానని భరోసా కల్పించారు. ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధి తరపున తక్షణ సహాయం అందడంతో పేద కుటుంబానికి పెద్ద ఊరట లభించిందని, ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి గ్రామస్తులు మరియు బాధితుడి కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.